తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

24 అక్టోబర్ 2026

Follow :




# రైతు జేబుకు కల్లు చిల్లు







- **కల్లు ధర పెంపుపై సిండికేటైన కల్తీ వ్యాపారులు**
- **రూ.10 చేయాలని గ్రామస్తుల డిమాండు**

**బిజినపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** వ్యవసాయ పనుల కోసం వెళ్లే కూలీలు ఎండ వేడిలో పనిచేసి, ఒళ్ళు నొప్పులు, శారీరక ఉపశమనం పొందడానికి ఒక్కోక్క కూలీ రెండు నుండి మూడు సీసాల కల్లు ఇప్పించాలని రైతులను అడుగుతున్నారు. ఒక సీసా కల్లుకు అదనంగా రెండు సీసాల కల్లు కూలీలు ఇవ్వాలని అడగడంతో కల్లు ధరల పెంపు రైతు జేబుకు చిల్లు పెట్టింది. బిజినపల్లి గ్రామంలో కల్తీ కల్లు వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి కల్లు ధర రూ.15కు పెంచారు. ప్రస్తుతం ఉన్న రూ.15 ధరను కల్తీ వ్యాపారులు రూ.10కి తగ్గించాలని రైతులు, కూలీలు, వృద్దులు, కల్లు ప్రియులు డిమాండు చేస్తున్నారు. గీత కార్మిక సంఘం పేరుతో చెట్టు కల్లుకు బదులు, కల్తీ కల్లు తయారు చేస్తున్నారు. వీరు కల్తీ కల్లుకు కూడా ధర పెంచడంతో రైతులు, వృద్దులు, కూలీలు లబోదిబోమంటున్నారు. సర్పంచి ఎన్నికల్లో ప్రత్యర్థి అభ్యర్థిని గెలిపిస్తే కల్లు ధరను అడ్డుకుంటాడని, అధికారంలో ఉన్న అభ్యర్థిని గెలిపిస్తే కల్లు ధర పెంపుకు సహకరిస్తామనే ఆరోపణలు ఉన్నాయి. అన్నట్టుగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీతోనే కల్లు ధర పెంచినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

లిధర తగ్గించాలని డిమాండులి

తాము తాగుతున్నదే కల్తీ కల్లు అని, దాని ధర ఇకపై పెంచితే దుకాణాలు లేకుండా ధ్వంసం చేస్తామని, ఇతర మండలాల సిండికేటుతో చర్చలు జరిపి రూ.10కి కల్లు విక్రయించేలా చేస్తామని గ్రామస్తులు అంటున్నారు. గ్రామ సిండికేటు గ్రామ ప్రజలకు, రైతులకు సహకరించి ధరలు తగ్గిస్తే గౌరవం ఉంటుందని, విస్మరిస్తే గ్రామస్తుల నుండి విధ్వంసం చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.






## రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల కట్టడికి కఠిన చర్యలు

**వనపర్తి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల కట్టడికి కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఎస్పీ సునీతారెడ్డితో కలిసి అధికారులతో సమీక్షించారు. ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరిబాబు, డీఆర్వో రామ్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, ఈడార్ మేనేజర్ మురళీకృష్ణ, ఆర్‌అండ్ బీ, రవాణా శాఖల అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్

## భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- **ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రియాంక**


మిగతా 10లో..




**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 23(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద నిర్మిస్తున్న నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన సము దాయంలో కొనసాగుతున్న వివిధ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.నూతన కలెక్టరేట్‌లోని మంత్రి ఛాంబర్, కలెక్టర్, అదనపు కలెక్టర్ ఛాంబర్లు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌ల లో కొనసాగుతున్న ఫర్నిచ ర్ పనులను కలెక్టర్ పరిశీ లించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఛాంబర్లలో ఇంటీరియర్ డిజైన్ ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, అవసరమైన మార్పులు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్, సౌండ్ సిస్టమ్ నాణ్యత, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం భవన సముదాయం లోని వివిధ శాఖలకు కేటాయిస్తున్న హాళ్లు, గదులను పరిశీలించారు. పై అంతస్తులో శాఖలకు కేటాయిస్తున్న గదుల వివరాలను అదనపు కలెక్టర్ శ్రీను, ఏవో అనిల్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన శాఖలకు కూడా అవసరానికి అనుగుణంగా గదులు కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ భవన సముదాయానికి నిరంతర తాగునీటి సరఫరా కల్పించే

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- **ప్రమాద ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలు మెరుగుపరచాలి**


మిగతా 10లో..






**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 23 (జనంసాక్షి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో రహదారి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు.

జీరో ఫటాలిటీ డిస్ట్రిక్ట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జాతీయ రహదారి 65పై పటాన్‌చెరు నుంచి దిగ్వాల్ కూడలి వరకు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండుతో కలిసి ప్రమాద ప్రాంతాలను పరిశీలించారు. పోలీసు, రవాణా, జాతీయ రహదారులు, రహదారులు-భవనాల శాఖల అధికారులతో కలిసి భద్రతా లోపాలను గుర్తించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పటాన్‌చెరు బస్టాప్ వద్ద పాదచారుల వంతెన ఏర్పాటు చేయాలని సూచించారు. కంది చౌరస్తాలో రహదారి సూచికలు, విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించి ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చోట వేగ నిరోధకాలు, రంబుల్ స్ట్రిప్స్, వేగాన్ని గుర్తించే పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదకర మలుపులు, ఇరుకైన

## ప్రారంభానికి నోచుకోని పంచాయతీ కార్యాలయం!

- **కొత్త భవనం ఉన్నా.. అద్దె భవనంలోనే పాలన..**




**కొల్చారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని తుక్కాపూర్ గ్రామ పంచాయతీకి నూతన భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో గ్రామ పంచాయతీ పాలన ఇంకా అద్దె భవనంలోనే కొనసాగుతోంది.

ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యాలయం కొత్త భవనంలోకి ఎప్పుడు మారుతుందోనని గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నూతన భవనాన్ని ప్రారంభించి, పంచాయతీ కార్యకలాపాలను అక్కడి నుంచే నిర్వహించేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ తెచ్చిన కరువుతో వట్టిపోయిన పెద్దవాగు!

- **పెద్దవాగులో కృష్ణా జలాలు పారించాలని మాజీ ఎమ్మెల్యే ఆల పాదయాత్ర**




మిగతా 9లో..






**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లాలోని కందూరు పెద్దవాగులో కృష్ణా జలాలు పారించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. మూసాపేట మండలం నిజాలపూర్ గ్రామం నుంచి పెద్దవాగు వెంబడి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేశారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఏర్పడిన పరిస్థితి అని ఆరోపించారు. శ్రీశైలంలో నీళ్లున్నా వాటిని వినియోగించుకోలేకపోతున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పెద్దవాగులోకి కృష్ణా జలాలను తీసుకొచ్చి, చెక్‌డ్యామ్‌ల నిర్మాణంతో వేలాది ఎకరాలకు సాగునీరు అందించారని తెలిపారు. 36 చెక్‌డ్యామ్‌ల వల్ల భూగర్భ జలాలు పెరిగి, బోర్లు రీఛార్జ్ అయ్యాయని, మార్చి వరకు నీరు అందుబాటులో ఉండేదని గుర్తుచేశారు.

ప్రస్తుతం పెద్దవాగు ఎండిపోవడంతో రైతులు పంటలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆల ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక

## గ్రామ, మండల, మున్సిపల్ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులు, వర్షపాతం లోటు, నీటి ఎద్దడి వంటి పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

జిల్లాలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపు, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా స్థానిక పరిస్థితులను అంచనా వేసి, అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రణాళికల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

**ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి...**

ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఎదురయ్యే పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థాయి నుంచి విద్యాసంస్థల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. విద్యార్థుల ద్వారా ఈ సందేశాన్ని కుటుంబాలకు, సమాజంలోని ఇతర వర్గాలకు చేరవేయాలని సూచించారు.

**నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యత...**

చెరువులు, కుంటల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, వర్షపు నీటిని సంరక్షించడం, నీటి వృథాను అరికట్టడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా అటవీ శాఖ అధికారి జోజి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి యాదయ్య, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా విద్యాధికారి రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**చేర్యాల, అక్టోబర్ 23 (జనంసాక్షి):** చేర్యాల పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ప్రగతి స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గూడ అపూర్వరెడ్డి మాట్లాడుతూ.. పోలీసుల విధులు, పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు వచ్చినప్పటి నుండి చేపట్టే చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**చేర్యాల, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దానంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ గూడ అపూర్వరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దానంపల్లి గ్రామానికి చెందిన మంతపురి మల్లేశం గౌడ్(48)తన కూతురు వివాహానికి చేసిన అప్పు తీర్చలేక మద్యానికి బానిసై శుక్రవారం ఇంట్లో ఎవరులేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రభుత్వ కొలువు సాధించిన మర్ది యువకుడికి సన్మానం



**కల్హేర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కల్హేర్ మండలం మర్ది గ్రామానికి చెందిన అలిగే జాన్ తనయుడు అలిగే రవీందర్ ఐబీటీ హైదరాబాద్‌లో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో అకౌంటింగ్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్సం విజయలక్ష్మి, మాజీ సీడీసీ చైర్మన్ నరసింహారెడ్డి ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిత్తురెడ్డి, సంగారెడ్డి, రాములు, ఎఫ్‌వి సాయిలు, పేతురు కాంతయ్య, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణాపూర్ ఐకేపీ కేంద్రంలో వడ్ల కొనుగోలు ప్రారంభం



**కల్హేర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మల్లారెడ్డి శశికళ తుకారం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ధాన్యంలో తేమ శాతం ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండాలన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోనే కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడంతో రైతులకు రవాణా ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు నేరుగా ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం కృష్ణ, వ్యవసాయ ఏఈఓ, ఉపసర్పంచ్ రమేష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి



**కొండపాక, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. కొండపాక మండలం విశ్వనాథపల్లి రవీంద్రనగర్‌లో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023లో అనుసరించిన విధానంలోనే ఎన్నికల కమిషనర్ నియామకం చేపట్టాలని, ఢిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై నమోదైన కేసులను బేషరతుగా ఎత్తివేయాలని కోరారు. కార్యక్రమంలో కనకాచారి, ప్రభాకర్, శ్రీనివాస్, రాజు, కొమురయ్య, మల్లయ్య, లక్ష్మి, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- మండల ప్రత్యేక అధికారి రాజు



**కొల్చారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కొల్చారం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయన పరిశీలించారు. మండలంలో మొదటి విడతలో 368 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 268 మందికి పైగా లబ్ధిదారులు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలి పారు. కొందరు లబ్ధిదారులు ఇప్పటికీ పనులు ప్రారంభించకపోవడం విచారకరమన్నారు. నిర్మాణ పనులు వేగంగా చేపడితే ప్రభుత్వం నిబంధనల ప్రకారం బిల్లులను సకాలంలో చెల్లించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా నిధులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఇందిరమ్మ గృహాల ఏఈ సీతారాం, సీతారాం తండా సర్పంచ్ వినోద్ నాయక్, వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన క్యూ.ఆర్.టి సిబ్బంది



**కొల్చారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడు మోక్షిత్‌ను మెదక్ జిల్లా క్యూ.ఆర్.టి. పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. బాన్సువాడకు చెందిన మోహన్, సంధ్య దంపతులు శుక్రవారం అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో వారి కుమారుడు తప్పిపోయి ఆలయ ప్రాంగణంలో ఏడుస్తూ కనిపించాడు. విధుల్లో ఉన్న క్యూ.ఆర్.టి. సిబ్బంది వెంటనే బాలుడిని చేరదీసి, వివరాల ఆధారంగా తల్లిదండ్రులను గుర్తించి అప్పగించారు. కుమారుడు సురక్షితంగా తిరిగి రావడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులను అభినందించారు. రద్దీ ప్రాంతాల్లో చిన్నారుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.

# తెల్లాపూర్‌లో లారీ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి..



**రామచంద్రాపురం,అక్టోబర్ 23(జనంసాక్షి):** తెల్లాపూర్‌లో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎలియన్స్ స్పేస్ స్టేషన్ ఎదురుగా ఉన్న భారత్ పెట్రోల్ బంకు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..** సుమారు 50 నుంచి 55 ఏళ్ల వయస్సున్న వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, తెల్లాపూర్ నుంచి ఉస్మాన్‌నగర్ వైపు వెళ్తున్న రెడీమిక్స్ ప్లాంట్‌కు చెందిన లారీ (కెపి 01 ఏఎం 4240) వెనుక నుంచి ఢీకొట్టింది. లారీ అతని పై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని గుర్తించినవారు లేదా అతని కుటుంబ సభ్యుల వివరాలు తెలిసినవారు కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# అనాథ వృద్ధులకు బాలవికాస భరోసా



**బెజ్జంకి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** బెజ్జంకి క్రాసింగ్‌లో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై తోట తిరుపతి వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.5 వేల విలువైన నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి ప్రతీకగా నిలుస్తాయని ఆయన అన్నారు. సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమూల్య సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజె రవళి, ఉపసర్పంచ్ బాల నర్సు, శ్రీనివాస్, సంస్థ కోఆర్డినేటర్లు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి శంషీర్ అలీకి ఇవ్వాలి



**కోహీర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మైనార్టీ వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్‌కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శంషీర్ అలీ పేరును పరిశీలించాలని కోరారు. ఇప్పటివరకు ముస్లిం మైనార్టీలకు ఈ పదవిలో అవకాశం దక్కలేదని, సామాజిక న్యాయం దృష్ట్యా ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధికి శంషీర్ అలీ చేసిన సేవలను గుర్తించాలని కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఏ. హన్నన్ జావేద్, ఎం.ఏ. వహీద్, బిలాల్‌పూర్ కౌన్సిలర్ పటేల్, ఎం.ఏ. ముజమ్మిల్, అష్రఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ వోల్టేజీ సమస్యకు పరిష్కారం



**నర్సాపూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** రెడ్డిపల్లి గ్రామంలో తక్కువ విద్యుత్ వోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ పద్మావతి అశోక్‌గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వోల్టేజీ తగ్గడంతో ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు వంటి విద్యుత్ ఉపకరణాలు దెబ్బతినే ప్రమాదం ఉండటంతో సింగిల్ ఫేజ్ వోల్టేజ్ బూస్టర్ ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామస్థులకు సమస్య నుంచి ఉపశమనం కలగనుంది. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రజా సంఘాల డిమాండ్



**గద్వాల, అక్టోబర్ 23(జనంసాక్షి):** కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, అలాగే వివాదాస్పద సర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం గద్వాల పాత బస్టాండ్ పరిధిలోని వైయస్సార్ చౌరస్తాలో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు గోపాల్ యాదవ్, వెంకటస్వామి, నరసింహ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందడమే లక్ష్యంగా అక్రమ పద్ధతుల్లో అర్హులైన ఓట్లను పెద్ద ఎత్తున తొలగిస్తోందని మండిపడ్డారు. ఈ చర్యల వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా తొలగించిన ఓటర్లందరినీ ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే ఓటరు జాబితాలో తిరిగి నమోదు చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ



**సిర్గాపూర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** సిర్గాపూర్ మండలంలోని చిన్నముబారక్‌పూర్ గ్రామంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులను ఎంపీడీఓ అండాళమ్మ, ఎంపీఓ బ్రహ్మం పంపిణీ చేశారు. నూతన కార్డులతో రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీఓ నర్సింలు, జీపీఓ నర్సింలు, పంచాయతీ కార్యదర్శి వినయ్, సర్పంచ్ శైలు, ఉపసర్పంచ్ యాసీన్, మధు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేతకీ సంగమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి





**ఝరాసంగం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం ఝరాసంగం మండల కేంద్రంలోని ఆలయంలో నిర్వహించిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఆలయ చైర్మన్‌గా ఎ.చంద్రశేఖర్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గడ్డం మల్లన్న ప్రతిపాదించగా, మల్శెట్టి బలపరిచారు. పాలకవర్గ సభ్యులుగా మల్లప్ప, శివకుమార్, నవాజ్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుమలేష్, లక్ష్మి, విఠల్‌రెడ్డి, కె.మల్లికార్జున్, బసయ్యస్వామి, వీర్‌శెట్టి, లక్ష్మయ్య తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ, మాజీ మంత్రి మాట్లాడుతూ కేతకీ ఆలయం ఎంతో ప్రాచీనమైన, ప్రాముఖ్యత కలిగిన క్షేత్రమని, ఆలయ ప్రాశస్త్యాన్ని అన్ని ప్రాంతాలకు చాటేలా పాలకవర్గం పనిచేయాలని కోరారు. గత ఆగస్టు 15న సంగారెడ్డిలో జరిగిన సీఎం బహిరంగ సభలో ఆలయ అభివృద్ధికి రూ.30 కోట్ల అంచనా వ్యయంతో మాస్టర్ ప్లాన్ డీపీఆర్‌కు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి మరోసారి నిమ్జ్ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉన్నందున స్వామివారి దర్శనానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాలకవర్గం బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శివరుద్రప్ప, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

- రాజగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 'ఓపెన్ హౌస్'





**నంగునూరు, అక్టోబర్ 29 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాజగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ టి.వివేక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజగోపాల్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, ఆయుధాలు, పోలీసు విధులు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర, ప్రజల భద్రత కోసం తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై టి.వివేక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ, వారి విధులపై సరైన అవగాహన కల్పించడంతో పాటు, పోలీస్ శాఖపై నమ్మకాన్ని, గౌరవాన్ని పెంపొందించడమే ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్‌పేట హెడ్మాస్టర్ టి.కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమయానికి కరెంటు లేక ఎండుతున్న వరి పంట



**కొండపాక, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో సరైన విద్యుత్ సరఫరా లేక వరి పంట ఎండిపోతోందని రైతు తాళ్లపల్లి చంద్రం ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతలతో పొలాలకు నీరు అందడం లేదన్నారు. మరో రైతు గజ్వేల్ రాములు మాట్లాడుతూ వ్యవసాయ కూలీల రేట్లు, ట్రాక్టర్లు, ఎరువుల ధరలు పెరగడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## సొంత ఖర్చులతో విద్యార్థులకు నోట్‌బుక్స్, టైలు పంపిణీ

- విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యం
- సర్పంచ్ వినోద్ నాయక్



**కొల్చారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వసురం తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ వినోద్ నాయక్ తన సొంత నిధులతో నోట్‌బుక్స్, టైలను పంపిణీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు, స్థానిక ఎంపీడీవో, పాఠశాల సిబ్బందితో కలిసి విద్యార్థినీ, విద్యార్థులకు వీటిని అందజేశారు.

**ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ నాయక్ మాట్లాడుతూ..** గిరిజన తండాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా అన్ని సదుపాయాలతో చదువుకోవాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో నోట్‌బుక్స్, టైలు పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## రాంచందర్ తండాలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నిజాంపేట్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** నిజాంపేట్ మండలం రాంచందర్ తండా గ్రామ పంచాయతీలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ అంగోత్ అజయ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తోందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు అభినందన

**సిర్గాపూర్, అక్టోబర్ 23(జనంసాక్షి):** సిర్గాపూర్ మండలంలోని గోసాయిపల్లి గ్రామానికి చెందిన పిట్ల నందుకుమార్, బాసర ట్రిపుల్ ఐఐటీలో సీటు సాధించారు. సిర్గాపూర్ హైస్కూల్‌లో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన నందుకుమార్‌కు శివాజీ యూత్ సభ్యులు రూ.25,000 నగదు బహుమతి అందించారు. ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సాధించిన ముచ్చారి అరుణ్‌ను గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులను ప్రోత్సహించిన యువతను పలువురు అభినందించారు.

## రేషన్ డీలర్ల సంఘం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మిడ్జిల్, అక్టోబర్ 24 (జనంసాక్షి):** మండల కేంద్రంలో రేషన్ డీలర్ల సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

**గౌరవ అధ్యక్షుడు:** ఎన్నం శంకరయ్య, **అధ్యక్షుడు:** మార్కండేయ గౌడ్, **ఉపాధ్యక్షుడు:** ఆచారి, **ప్రధాన కార్యదర్శి:** కృష్ణమూర్తి **కార్యదర్శి:** రిజ్వానబేగం, **కోశాధికారులు:** లక్ష్మమ్మ, మల్లేష్, **ఆర్గనైజింగ్ సెక్రటరీ:** జంగయ్య

**కార్యవర్గ సభ్యులు:** వీరారెడ్డి, బాలస్వామి, వెంకటయ్య, చరణ్ కుమార్, భరత్, పాండు తదితరులు. పాల్గొన్నారు అనంతరం నూతనంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడితో పాటు జిల్లా అధ్యక్షుడు సంఘం నాయకులు తాసిల్దారును ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్నం సత్యనారాయణ గుప్తాను, శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మండల తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం. నాయకులు వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# వెయ్యేళ్ల నాటి శివాలయానికి పునర్వైభవం

- నవంబరు 20వ తేదీన పునర్నిర్మాణ పనులకు శ్రీకారం
- భక్తులు, దాతలు సహకరించాలి
- ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది







**నంగునూరు, అక్టోబర్ 23 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల లోని చాళుక్యుల కాలం నాటి వెయ్యేళ్ల చరిత్ర కలిగిన పురాతన శివాలయానికి పునర్వైభవం తీసుకొచ్చేం దుకు ఆలయ నిర్వాహకులు చర్యలు చేపట్టారు. శిథిలావస్థకు చేరిన ఆలయ పునర్నిర్మాణ పనులను నవంబర్ 20న ఉదయం 9.30 గంటలకు ప్రారం భించనున్నట్లు ఆలయ చైర్మన్ జనమంచి సీతారామ శర్మ ద్వివేది తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు, శివభక్తులు, దాతలు ఉదారంగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

చాళుక్యుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం పురా తన చరిత్రకు, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా భక్తుల పూజలందుకున్న ఆలయం కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడటంతో పాటు భావితరాలకు చారి త్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని అందించా లనే సంకల్పంతో పునర్నిర్మాణ కార్యక్రమా న్ని చేపడుతున్నట్లు వివరించారు. ఆల యాన్ని పూర్వ వైభవంతో తీర్చిదిద్ది భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు.

**2023లో పునరుద్ధరణ కార్యక్రమాలు...**

శృంగేరి జగద్గురువుల సూచన మేరకు 2023లో ఆలయ పునరుద్ధరణకు సంబంధించి శతచండి యాగం, స్థలశుద్ధి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. అనంతరం బాలాలయాన్ని నిర్మించి శివుడిని పునఃప్రతిష్ఠించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలతో ఆలయ పునరుద్ధ రణకు పునాది పడిందని, ప్రస్తుతం ప్రధాన ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

పురాతన ఆలయాల పరిరక్షణతో చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలు సజీవంగా ఉంటాయని జనమంచి సీతారామ శర్మ ద్వివేది అన్నారు. ఈ చారిత్రక శివాలయ పునర్నిర్మాణాన్ని సామూహిక బాధ్యతగా భావించి భక్తులు, దాతలు తమవంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దాతల భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతం గా పూర్తిచేసి ఆధ్యాత్మిక వైభవాన్ని పునరుద్ధరించ వచ్చని తెలిపారు.

## చేవెళ్లలో కేత్ బచావో అభియాన్ కార్యక్రమం



**అల్లాదుర్గం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మండలంలోని చేవెళ్ల గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి నెలవంక మాట్లా డుతూ నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, పంట అవశేషాల నిర్వహణ, పంటల వైవిధ్యీకరణ, నీటి సంరక్షణ మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ, నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, స్థానిక పరిస్థితుల అనుకూలమైన పప్పు ధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ ఖర్చులను తగ్గించి, లాభదాయకమైన సాగు పద్ధతులను అవలంబించాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ విస్తరణ అధికారులు లక్ష్మి, నవీన్ ,విట్టల్ రావు, ఆత్మ కమిటీ సిబ్బంది కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుండారెడ్డిపల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేత



**కోహెడ, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ పిల్లిబాబు చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి పథకం చెక్కును సుతారి ఐశ్వర్య తల్లి సుతారి మహేశ్వరి రాష్ట్ర ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ. 1,00,116 విలువైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శామకూర సురేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజశేఖర్, మాజీ సర్పంచ్ సుతారి కనుకరాజు, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, వార్డు సభ్యు రాలు బొమ్మెడ పుష్పలత, వివోలు కద్దాల సరిత, నక్క రేణుక, సీఏలు బుట్టి లింగం, మంగ రజిత, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొనవేని కిషన్, గుడిపాక శంకర్, చిట్టిరెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్‌రావు, శివకుమార్

### హైదరాబాద్‌లో మాజీ మంత్రి నివాసంలో మర్యాదపూర్వక భేటీ







**కోహిర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** దసరా పండుగను పురస్కరించుకొని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేళ నాయకులు, ప్రజాప్రతి నిధులు ఒకచోట చేరడంతో ఆయన నివాసం సందడిగా మారింది.

దసరా విజయానికి, ధర్మానికి ప్రతీకగా నిలుస్తుం దని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆత్మీ యంగా పలకరించుకున్నారు. జహీరాబాద్ నియో జకవర్గంతో పాటు కోహిర్, ఝరాసంగం మండలాల కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**పలువురు బీఆర్ఎస్ నాయకుల హాజరు...**

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మాజీ ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం పాల్గొన్నారు. జహీరాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, కోహిర్ మం డల పార్టీ అధ్యక్షుడు నర్సింలు హాజరై హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జహీరాబాద్, కోహిర్ పట్టణాలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా నాయ కులు పరస్పరం కలుసుకొని శుభాకాంక్షలు తెలియ జేసుకోవడంతో కార్యక్రమం ఆత్మీయ వాతావరణం లో సాగింది.

## అలై బలై కార్యక్రమానికి తరలివెళ్లిన నాయకులు కార్యకర్తలు




**రాయికోడు, అక్టోబర్ 24 (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడు తోపాటు మండలంలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పట్లోళ్ల కేదార్నాథ్ పాటిల్ ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించిన అలై బలై కార్యక్రమానికి రైకోడ్ మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా వెళ్లారు. సందర్భంగా నియోజకవర్గంలోని సింగూర్ చౌరస్తాలో గల తాడుదాన్ పల్లి చౌరస్తాలో గల ఓ ఫంక్షన్ హాల్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పట్లొల్లా చంద్రశేఖర్ రెడ్డి, తదితరు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాయికోట్ మండ లం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. మంత్రి దామోదర్ రాజనర్సింహకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, బాలాజీ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యన్ రెడ్డి, మాజీ అధ్యక్షులుఎం ప్రభాకర్, వీరభద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకరణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల కరస్పాం డెంట్ కె పాండు,ఆత్మ కమిటీ డైరెక్టర్ ఒగ్గ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఇటికపల్లి శం కర్, (పాలడుగు) సర్పంచులు, ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటుహక్కుల పరిరక్షణకు ప్రజాసంఘాల ధర్నా...

- ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి..
- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి...
- తొలగించిన ఓటర్ల పేర్లను వెంటనే పునరుద్ధరించాలి...
- సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి డిమాండ్..

**మహమ్మదాబాద్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ప్రజాస్వామ్య పరిరక్షణకు, పౌరుల ఓటు హక్కుల కాపా డటానికి ప్రతిఒక్కరూ ఉద్యమించాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్రసవరణ (ఎస్ఐఆర్) ప్రక్రి యను రద్దు చేయాలని,ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్లను తక్షణమే పునరుద్ధరించాలని, సిఐటియు, జిల్లా కార్యదర్శి, కురుమూర్తి, డిమాండ్ చేస్తూ.. శుక్రవారం మహమ్మదా బాద్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది,ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని పేర్కొన్నారు.అర్హులైన ఓటర్ల పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించడం వల్ల వారి ఓటు హక్కుకు భంగం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.ప్రతి అర్హుడికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, ఓటరు జాబి తాలో పారదర్శకత పాటించాలని,తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను వెంటనే తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు అత్యంత విలువైన దని, ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఓటరు హక్కులకు భంగం కలగకుండా ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పార దర్శకంగా సాగాలని కోరారు.



కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.లక్ష్మయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు రాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే
## ఉన్నత శిఖరాలు సాధ్యం: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**జడ్చర్ల, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా ఎన్ఎంఎంఎస్ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల మండలం గొల్లపల్లి శ్రీ లలితాంబికా తపోవనంలో జరుగుతున్న 10 రోజుల ఎన్ఎంఎంఎస్ ఉచిత శిక్షణ శిబిరాన్ని శుక్రవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించి, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధిస్తే 9 నుంచి 12వ తరగతి వరకు ప్రతి ఏటా రూ.12 వేల చొప్పున మొత్తం రూ.48 వేల స్కాలర్‌షిప్ లభిస్తుందన్నారు. క్రమశిక్షణతో చదివితే పేద విద్యార్థులు కూడా అద్భుత విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. పాఠశాల బాధ్యతలు చూస్తూనే ఉదయం, సాయంత్రం శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులను, నాణ్యమైన భోజనం వసతులు కల్పించిన ఆలయ చైర్మన్ జి.భాస్కర్, మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులను ప్రశంసించారు. శిబిరానికి సహకరించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జి.భాస్కర్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయ కర్త రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయిని జలాల్‌పూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

• క్వింటాలుకు ఏ-గ్రేడ్‌కు రూ.2,461.. • సాధారణ రకానికి రూ.2,441



**కొల్చారం, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు. గ్రామ దేవిసింగ్ అధ్యక్షతన గురువారం కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అధికారులు, కేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఏ-గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 చెల్లించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం గుర్తించిన ఏదు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అందించనున్నట్లు పేర్కొన్నారు. ధాన్యంలో తేమ శాతం 17కు మించకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయిని వెంకట నరసింహులు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు గంపల లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న రాయన్న, లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి మౌనిక, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జులు గొల్ల పాండరి, చందర్ నాయక్, వార్డు సభ్యులు గంగ స్వామి, మధులత, కుమారస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, నాయకులు నాయిని విట్టల్, దాసు, నర్సింలు, ఏగొండతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అన్యాయంపై తిరుగుబాటు.. పేదల పక్షాన పోరాటం!

• చాకలిపల్లిలో ఘనంగా పండుగల సాయన్న 174వ జయంతి వేడుకలు



**గోపాలపేట, అక్టోబర్ 23 (జనంసాక్షి):** నిరంకుశ పాలనను ఎదిరించి, అణగారిన ప్రజల పక్షాన నిలిచి పేదల కోసం పోరాడిన పండుగల సాయన్న ముదిరాజ్ స్ఫూర్తి చిరస్మరణీయమని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. గోపాలపేట మండలం చాకలిపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పండుగల సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, పాలాభిషేకం చేసి నినాదాలతో నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజాం పాలనలో ప్రజలపై సాగిన అణిచివేతకు వ్యతిరేకంగా సాయన్న తిరుగుబాటు చేసి ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరుడని కొనియాడారు. పేదలు, అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలిచిన నాయకుడిగా చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు.

పండుగల సాయన్నను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రజలు గుర్తు చేసుకుంటారని పేర్కొన్నారు. ధనికుల నుంచి సంపదను తీసుకుని పేదలకు పంచడమే కాకుండా, ఆనాటి నిరంకుశ పాలనను, అధికారుల దౌర్జన్యాలను ఎదిరించిన ప్రజానాయకుడని వివరించారు. ప్రజలకు న్యాయం, సమానత్వం అందించాలనే లక్ష్యంతో ప్రత్యామ్నాయ పాలనా వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రయత్నించారని తెలిపారు.

ఆధిపత్య శక్తులు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, కరణాలు, పటేళ్ల కుట్రల నేపథ్యంలో సాయన్న నిజాం పాలకుల చేతిలో హతమయ్యారని నాయకులు పేర్కొన్నారు. అణచివేతకు తలొగ్గకుండా పోరాడిన ఆయన వీరగాథ నేటికీ తెలంగాణ ప్రజలకు స్ఫూర్తినిస్తోందన్నారు.

దర్శనం మొగులయ్య వంటి కిన్నెర కళాకారులు 12 మెట్ల కిన్నెరపై సాయన్న వీరగాథలను ఆలపిస్తూ ఆయన చరిత్రను ప్రజలకు చేరువ చేస్తున్నారని తెలిపారు. యువత సాయన్న జీవితం, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమానత్వం, ఆత్మగౌరవం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ, బీసీల పట్టా భూములను కాపాడాలి

• ప్రభుత్వ నిర్మాణ పనులను నిలిపివేయాలని సబ్ కలెక్టర్‌కు బాధిత రైతుల వినతి



**అచ్చంపేట, అక్టోబర్ 23(జనంసాక్షి):** అచ్చంపేట పట్టణ పరిధిలోని సర్వే నంబర్లు 167, 167/2, 167/4, 167/22, 167/31, 167/32, 167/37లో ఉన్న 59 ఎకరాల 20 గుంటల భూమిని కాపాడాలని కోరుతూ బాధిత రైతులు శుక్రవారం అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చోప్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ భూములు ఎస్సీ మాదిగ, బీసీ వర్గాలకు చెందిన పట్టా భూములని, వాటిలో ప్రభుత్వం ఎస్టీ గురుకుల విద్యాలయం, దక్షిణం వైపు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తోందని రైతులు పేర్కొన్నారు.

తమ భూముల్లో చేపట్టనున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని బాధిత రైతులు జిలకర బాలేశ్వరయ్య, మల్లయ్య, శ్రీలత, మంగమ్మ, చిట్టెమ్మ, జంగమ్మ, హుస్సేన్ సబ్ కలెక్టర్‌ను కోరారు. ప్రతి ఒక్కరి వద్ద తమ భూములకు సంబంధించిన పట్టా పాస్‌పుస్తకాలు ఉన్నాయని తెలిపారు. పేద రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొందరు పాలకులు ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల నిర్మాణాల పేరుతో తమ భూములను వినియోగించుకోవడం ద్వారా తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ భూముల వివాదంపై ఇప్పటికే రెవెన్యూ శాఖ రాష్ట్ర కార్యాలయం, లోకాయుక్త, రాష్ట్ర హైకోర్టులో ఫిర్యాదులు చేసినట్లు రైతులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను వినతిపత్రానికి జతచేశారు. సంబంధిత సర్వే నంబర్లలో రాష్ట్రస్థాయి సర్వే అధికారులతో సమగ్రంగా, పకడ్బందీగా భూ సర్వే నిర్వహించి, తమ పట్టా భూములను తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.

## కాంట్రాక్టర్‌కు ఇచ్చి ఇండ్ల నిర్మాణం పూర్తిచేస్తాం: తహసీల్దార్ కమలాద్రి



**శివ్వంపేట, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మధ్యలో నిలిచిపోయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేస్తామని శివంపేట తహసీల్దార్ కమలాద్రి స్పష్టం చేశారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి, మధ్యలో ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్లకు వెళ్లి వాటిని పరిశీలించి, సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడి ఎందుకోసం ఇల్లు మధ్యలో ఆగిపోయిందో వారిని అడిగి తెలుసుకున్నారు. బిస్మిట్ వరకు కట్టిన ఇండ్లు లబ్ధిదారులు ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఆగిపోయాయని కొందరు లబ్ధిదారులు తహసీల్దార్‌కు తెలిపారు. అనంతరం తహసీల్దార్ కమలాద్రి మాట్లాడుతూ గ్రామంలో మధ్యలో ఆగిపోయిన ఇండ్ల లిస్ట్ తయారుచేసి వీటిని ఒక కాంట్రాక్టుకు అప్పజెప్పి ఇండ్లు పూర్తి అయ్యేటట్లు చేద్దామన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో ఆగిపోయిన ఇండ్లతో పాటు తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లిస్టును జతపరిచి జిల్లా కలెక్టర్‌కు నివేదించి, వాటన్నిటిని కాంట్రాక్టు ద్వారా ఇండ్ల నిర్మాణం జరిగేలా చేద్దామని లబ్ధిదారులకు ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుణం గారి రాజు, ఆర్ఐ నిరంజన్, సర్వేయర్ అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ శ్రావణి ప్రవీణ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు సంజీవ్ కుమార్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. ప్రవీణ్, ఒగ్గ మైసమ్మ మల్లేష్ యాదవ్, లక్ష్మీ నరసయ్య, జనార్దన్, పద్మ లింగం యాదవ్, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## హేమాజీపూర్ గ్రామంలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం!

• ప్రజలకు పోస్టల్ పథకాలపై అవగాహన కల్పించిన తపాలాశాఖ అధికారులు!



**బాలానగర్, అక్టోబర్ 23(జనంసాక్షి):** బాలానగర్ మండలంలోని హేమాజీపూర్ గ్రామంలో శుక్రవారం డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతీయ తపాలాశాఖ అమలు చేస్తున్న వివిధ ప్రజోపయోగ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పోస్టల్ పథకాల వివరాలను తెలియజేస్తూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

తపాలా శాఖ అందిస్తున్న పొదుపు పథకాలు, సుకన్య సమృద్ధి యోజన (SSA), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (PPF), సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (SCSS), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (PLI), రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (రూ×) తదితర పథకాల ప్రయోజనాలను అధికారులు వివరించారు. ప్రజలు తమ ఆర్థిక భద్రతను పెంపొందించుకోవడంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేసుకోవడానికి పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హేమాజీపూర్ గ్రామ సర్పంచ్ భైరమోని వసంత యాదగిరి, డిప్యూటీ సర్పంచ్ విజయ విష్ణు, మురళి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా తపాలా శాఖ అధికారులు మాట్లాడుతూ, భారతీయ తపాలాశాఖ ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తపాలా సేవలు, పొదుపు పథకాలు, జీవిత బీమా పథకాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ప్రతి గ్రామంలోనూ పోస్టల్ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## నవంబర్ 1 నుంచి గ్రామాల వారీగా ప్రత్యేక కార్యాచరణ: జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 23(జనం సాక్షి):** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అన్ని మండలాల ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.



నవంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ఆవాసాల్లో తాగునీటి వనరుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. నీటి లభ్యత, భవిష్యత్తులో కొరత ఏర్పడే అవకాశాలను గుర్తించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. చేతిపంపులు, మోటార్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టాలని, నీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా బోర్లు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ఉపాధి హామీ పథకం కింద పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ తాగునీటి సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

క్షేత్రస్థాయి పనులను నిరంతరం పర్యవేక్షించి, రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో శ్రీనివాస్‌రావు, డీఆర్డీవో వెంకటరాములు, మిషన్ భగీరథ ఈఈ రంగారావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లతో భరోసా



**కొత్తపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ అండగా నిలుస్తోంది. సొంతింటి కల నెరవేరడంతో పేద కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వర్షం, ఎండ నుంచి రక్షణతో పాటు మెరుగైన జీవన ప్రమాణాలకు ఈ పథకం దోహదపడుతోంది. ఈ సందర్భంగా కొత్తపల్లి, మన్నాపూర్ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు హౌసింగ్ పీడీని సన్మానించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తుల్జాపూర్ భవానిమాత దర్శనానికి పాదయాత్ర

- గత 19 సార్లు భక్తుల పాదయాత్ర



**మునిపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవాని మాత దర్శనానికి సదాశివపేట పట్టణంలోని శ్రీ గురునగర్ కాలనీలోని శ్రీ భవాని మాత భక్త బృందం దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ పాదయాత్రలో ఇప్పటివరకు 19 సార్లు పాదయాత్ర చేసిన కదిరాబాద్ ఆంజనేయులు మాట్లాడుతూ... అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని ప్రతి సంవత్సరం పాదయాత్రగా వెళ్తానని ఆయన అన్నారు. ఈసారి ఆయన వెంట పది మంది భక్తులతో స్నేహితులతో బయలుదేరారు. ఈ పాదయాత్రలో శివస్వామి, గోవింద్, అఖిల్ ,నవీన్, ప్రశాంత్, సంజీవ్ కుమార్, సంగమేశ్వర్ ,చందు తదితరులున్నారు.

## మద్దూరు
## పోలీసు స్టేషన్ పరిధిలో పోక్సో కేసు..

- ఏడుగురు నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సిఐ రమేష్ నాయక్

**చేర్యాల /ధూల్మిట్ట, అక్టోబర్ 23 (జనంసాక్షి):** సిద్ధిపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు చేర్యాల సిఐ బానోత్ రమేష్ నాయక్ శుక్రవారం చేర్యాల సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలు మైనర్ కావడం, అలాగే ముగ్గురు నిందితులు కూడా మైనర్లు కావడంతో కేసుకు సంబంధించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరిగిందన్నారు. హుస్నాబాద్ ఏసీపీ సదానందం పర్యవేక్షణలో నిందితులకు ర్యాపిడ్ కిట్ సహాయంతో డ్రగ్స్ టెస్ట్ నిర్వహించగా, నిందితులు డ్రగ్స్ సేవించలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై మొహమ్మద్ ఆసిఫ్, పోలీస్ కానిస్టేబుల్లు ఉన్నారు.

## హతుడి కుటుంబం ఆత్మహత్యాయత్నం

- కలెక్టరేట్ ఎదుట దారుణ హత్యకు గురైన చంద్రునాయక్ కుటుంబం ధర్నా
- ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం



**గద్వాల, అక్టోబరు 23(జనంసాక్షి):** భూవివాదం నేపథ్యంలో దారుణ హత్యకు గురైన మల్దకల్ మండలం మద్దెలబండ పెద్ద తాండ నివాసి చంద్రునాయక్ కుటుంబ సభ్యులు న్యాయం కోసం గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎదుట తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నిందితుల నుంచి తమకు తీవ్ర ప్రాణ హాని ఉందని, తక్షణమే రక్షణ కల్పించా లంటూ బాధితుడి భార్యాపిల్లలు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. సకాలంలో స్పందించిన పోలీసులు వారిని అడ్డు కోవడంతో త్రుటిలో పెద్దప్రమాదం తప్పింది. గత మే 2వ తేదీన దాయాదుల చేతిలో చంద్రునాయక్ దారుణంగా హత్యకు గురయ్యారు. నాటి నుండి నిందితుల నుంచి తీవ్ర ప్రాణభయం ఏర్పడటంతో, ఆ కుటుంబం ఊరు విడిచి వలస వెళ్లాల్సి వచ్చింది. తమకు న్యాయం జరగలేదని, రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తూ బాధితులు కలెక్టరేట్ ముంగిట ఆందోళనకు దిగారు. పోలీసులు వారితో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన



**బెజ్జంకి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై తోట తిరుపతి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, శాంతి భద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అమరవీరుల త్యాగాలు, మహిళల భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణ, అత్యవసర సమయంలో డయల్ 112 సేవల వినియోగం గురించి వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించి, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడమే కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ములమల్ల గ్రామంలో
## క్యాన్సర్, గుండె వ్యాధులపై ఉచిత స్క్రీనింగ్ శిబిరం




**ఆత్మకూర్, అక్టోబర్ 23(జనంసాక్షి):** వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం ములమల్ల గ్రామంలో మెగా క్యాన్సర్, కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించనున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ పర్ల్స్, ఆదిశక్తి జనహిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ములమల్ల గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాంగణంలో ఈ వైద్య శిబిరం జరగనుంది. ఈ శిబిరంలో ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్‌తో పాటు గుండె సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు అందించడంతో పాటు, గుండె ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఈసీజీ, 2డీ ఎకో వంటి పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రజలకు నిర్వాహకుల ఆహ్వానం: ములమల్లతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్, గుండె సమస్యలను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స పొందవచ్చని తెలిపారు.

## డబుల్ బెడ్రూమ్ ఇల్లు ప్రారంభం



**గద్వాల, అక్టోబరు 23 (జనం సాక్షి):** గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను లబ్ధిదారులు శుక్రవారం ఘనంగా ప్రారంభించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గృహప్రవేశ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుడు జబీబుల్లా నూతన గృహాన్ని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, మంజూరైన ఇళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, నిధుల కొరత లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. సొంతిల్లు లభించడంపై లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మజీద్, ముఖ్య నాయకుడు కన్నా, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐచర్ 480 ప్రైమా జి3 ట్రాక్టర్ ఆవిష్కరణ




**ఉర్కొండ, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కల్వకుర్తిలోని ఐచర్ ట్రాక్టర్ షోరూంలో నూతన మోడల్ ఐచర్ 480 ప్రైమా జి3 ట్రాక్టర్‌ను డీలర్ కొమ్మగోని నాగరాజుగౌడ్ ఆవిష్కరించారు. ఆధునిక సాంకేతికత, తక్కువ డీజిల్ వినియోగం, మెరుగైన పనితీరుతో ఈ ట్రాక్టర్ రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మొదటి ట్రాక్టర్ కొనుగోలు చేసిన తిమ్మరాశిపల్లి రైతు పానుగంటి పరశురాములును అభినందించారు. రైతులకు 24 గంటలు సాంకేతిక సేవలు అందుబాటులో ఉంటాయని, రైతులు షోరూంను సందర్శించి వివరాలు తెలుసుకోవాలని నాగరాజుగౌడ్ సూచించారు.

## నేటి నుండి పాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చుట్టూ గిరిప్రదక్షిణ



**బిజినేపల్లి, అక్టోబర్ 23(జనంసాక్షి):** మండలం పాలెం గ్రామంలోని శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చుట్టూ నేటి నుండి ప్రతి శనివారం గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ప్రతి శనివారం సాయంత్రం 6 గంటలకు గిరిప్రదక్షిణ ప్రారంభం కానుంది. భక్తులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి, భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఏడు శనివారాల పాటు ఏడు ప్రదక్షిణలు చేయడం ద్వారా స్వామివారి అనుగ్రహంతో కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. పాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా విరాజిల్లుతున్న నేపథ్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గిరిప్రదక్షిణ అనంతరం ప్రతి శనివారం సాయంత్రం 7 గంటలకు స్వామివారి పల్లకి సేవ నిర్వహించనున్నారు. భక్తులు స్వామివారి పల్లకి సేవలో పాల్గొని దర్శనం చేసుకోవడంతో పాటు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై గిరిప్రదక్షిణ, పల్లకి సేవలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరింది కాంగ్రెస్ వారు కాదు

• ఉప సర్పంచ్ శ్రీనివాస్ వెల్లడి



**శివ్వంపేట, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఇటీవల బీఆర్ఎస్ లో చేరింది కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం సంబంధం లేని వ్యక్తులని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, దొంతి ఉప సర్పంచ్ బానగారి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చాలా రోజుల నుండి బీఆర్ఎస్ పార్టీలో ఉంటున్న వ్యక్తులకు, తిరిగి అదే పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీ నుండి చేరికలు అని చెప్పుకోవడం జుగుత్సాకరం అన్నారు.

## కార్మికుల హక్కులను భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోం

• జిల్లా కార్యదర్శి మల్లేశం



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 23 (జనంసాక్షి):** కార్మికుల హక్కులను భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చందంపేట ఎమ్మెస్ ఎన్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వద్ద హమాలీ అధ్యక్షుడు జరిగే యాదగిరి ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాకు తరలి రావాలని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మల్లేశం హాజరై మాట్లాడుతూ. హమాలీ హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా పరిశ్రమలు వ్యవహరించాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు గరిగే యాదగిరి. బుర్కా యాదగిరి నైనబోయిన గణేష్, గరిగే సిద్ధిరాములు, హమాలి సంఘం కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండలంలో రోడ్డు ప్రమాదం

**ఇద్దరికి గాయాలు, కేసు నమోదు ఎస్ఐ హిమబిందు**

**శ్రీరంగాపూర్, అక్టోబర్ 22 (జనంసాక్షి):** తేదీ 21.10.2026న సాయంత్రం సుమారు 6:45 గంటలకు పాతపల్లి గ్రామానికి చెందిన రాముడు, అంజి ఏ.అంజనేయులు ద్విచక్ర వాహనంపై వెంకటాపురం చౌరస్తా వైపు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. వెంకటాపురం గ్రామ శివారులో ఎదురుగా వచ్చిన ఆటో డ్రైవర్ బన్నీ (R/o గుమ్మడం తండా) అతివేగంగా, అజాగ్రత్తగా ఆటో నడిపి రాముడి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాముడు, అంజి ఇద్దరూ గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు శ్రీరంగాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హిమబిందు తెలిపారు.

## కొట్టుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

• ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో వేళ పరస్పర దాడులు



**బిజినపల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండు వర్గాల కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకోని కొట్టుకోవడంతో మండలంలోని లట్టుపల్లి గ్రామానికి చెందిన కమతం శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి గాయపడ్డాడు.

శుక్రవారం ఉదయం మండలంలోని లట్టుపల్లి గ్రామంలో రెండవ విడతలో విడుదలైన ఇండ్లను పరిశీలించడానికి ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన అధికారి స్థానిక గ్రామ పంచాయతీకి వచ్చారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చంద్రగౌడ్, శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామస్థుల ముందు దూషణలు చేసుకున్నారు.

అందరూ చూస్తుండగానే ఇరువురు దాడులు చేసుకోవడంతో శ్రీనివాస్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు అతని ఆసుపత్రికి తరలించారు.

ఇదిలా ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో క్రమశిక్షణ లేకపోవడంతోనే ఈ దాడులు జరిగాయని కొందరు అంటుండగా, ముందే తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల కమిషన్లలో తాము ఎంపిక చేసినవారిని ఎంపిక చేయకపోవడంతో కొట్లాటలు వచ్చాయని మరి కొందరు విమర్శిస్తున్నారు.

ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పోరు, బహిరంగ దాడుల వరకు వచ్చిందని, వీటిని నియోజక వర్గ నేతలు అదుపు చేయడంలో విఫలం అయ్యారని మండల ప్రజలు అంటున్నారు.

# రైస్‌మిల్లుల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆకస్మిక తనిఖీలు

• సీఎంఆర్ ధాన్యానికి సంబంధించి రూ.1.95 కోట్లకు పైగా బకాయిలు

• ధాన్యం నిల్వలు లేకపోవడంతో మిల్లర్‌కు షోకాజ్ నోటీసు జారీ



**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 23 (జనం సాక్షి):** జిల్లా కేంద్రంలోని మహేశ్వరి ఇండస్ట్రీస్ (రైస్ మిల్)లో జిల్లా పౌర సరఫరాల అధికారి బాలరాజు, ఎస్.ఐ.వెంకటేశ్వర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మిల్లుకు కేటాయించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)కు సంబంధించిన ధాన్యం నిల్వలు, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు, ధాన్యం సరఫరాకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.

తనిఖీల్లో భాగంగా మిల్లుకు కేటాయించిన మొత్తం సీఎంఆర్ వరి ధాన్యానికి సంబంధించి మిల్లర్ పౌర సరఫరాల సంస్థకు ఇప్పటివరకు రూ.8 లక్షలు మాత్రమే చెల్లించినట్లు గుర్తించారు.

ఇంకా రూ.1,95,35,819 (కోటి తొంభై ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయలు) చెల్లించాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి నిల్వ ఉండాల్సిన ధాన్యం మిల్లులో అందుబాటులో లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం నిల్వలు, సీఎంఆర్ బకాయిల విషయంలో తగిన వివరాలు అందుబాటులో లేకపోవడంపై అధికారులు ఆరా తీశారు. ఈ పరిస్థితికి సంబంధించి మిల్లర్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బాలరాజు వెల్లడించారు. ప్రభుత్వం కేటాయించిన వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం వినియోగించి, సీఎంఆర్‌కు సంబంధించిన బాధ్యతలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు, ధాన్యం నిల్వలకు సంబంధించిన లెక్కలు సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉంటుందని తెలిపారు.షోకాజ్ నోటీసుకు మిల్లర్ సమర్పించే వివరణను పరిశీలించిన అనంతరం, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ధాన్యం నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

• ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు నిలవాలి



**నారాయణఖేడ్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత గుర్రపు మచ్చేందర్ అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని స్వర్ణకార సంఘం భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుర్రపు మచ్చేందర్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతోపాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న జర్నలిస్టుల సేవలను గుర్తించి గౌరవించడం అభినందనీయమన్నారు. ప్రజాసేవలో భాగంగా జర్నలిస్టులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం జర్నలిస్టులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునిగేల మాణిక్ ప్రభు, నారాయణఖేడ్ అధ్యక్షుడు సంజీవ్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కైసర్, వెంకటేశం, జీవన్ పటేల్, ఉపాధ్యక్షుడు శరణప్ప, తెలంగాణ రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుములు మారుతి, కంగ్టి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గంగారాం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బసవరాజు పటేల్, నాయకులు తుకారాంతో పాటు పలువురు జర్నలిస్టులు, నాయకులు పాల్గొన్నారు.





# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన ఏఐవైఎఫ్




**మహబూబ్‌నగర్ ప్రతినిధి, అక్టోబర్ 24(జనంసాక్షి):** మహబూబ్ నగర్ ధర్నా చౌక్ లో 11వ రోజుకు చేరిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము సంఘీభావం తెలిపారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...** సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చేసిన సేవలు మరువలేనివన్నారు. వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు 78 క్యాడర్ల విభాగాల ఉద్యోగులు తమ కుటుంబాలను వదిలి ప్రజల ప్రాణాలు కాపాడారని గుర్తు చేశారు. దేశంలో హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, మణిపూర్, వంటి అనేక రాష్ట్రాల్లో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశారని, కానీ తెలంగాణలో మాత్రం ఇంకా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలోనే కొనసాగించడం దారుణమన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలి. 100% గ్రాస్ శాలరీ, పీఆర్సీ అమలు చేయాలి. జూనా హెల్త్ కార్డులు, 5% ఇంక్రిమెంట్, 8% లాయల్టీ బోనస్ ఇవ్వాలి.

**180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి...**

తక్షణమే ప్రభుత్వం స్పందించి చర్చలు జరపకపోతే, భవిష్యత్తులో మరిన్ని పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చేసే ప్రతి పోరాటంలో ఏఐవైఎఫ్ భాగస్వామిగా ఉంటుందని, వారికి అండగా ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము, సీనియర్ నాయకులు మహంకాళి, జిల్లా అధ్యక్షులు బసవరాజు, జిల్లా కన్వీనర్ బి. మహేష్ బాబు, ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు, సమ్మెలో పాల్గొంటున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ నమోదును వేగవంతం చేయాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య

**మక్తల్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా మక్తల్‌లో భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు బి. కొండయ్య ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. **ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...** నియోజక వర్గంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 6వ తేదీ ఓటర్ నమోదుకు చివరి గడువు ఉన్నం దున, నాయకులు, కార్యకర్తలు ప్రతి పట్టభద్రుడి





(గ్రాడ్యుయేట్) వద్దకు నేరుగా వెళ్లాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, యువతకు చేస్తున్న మోసాలను ప్రజలకు, పట్టభద్రులకు వివరించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించేందుకు పట్టభద్రులు ఇప్పటికే సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, రవికుమార్, నాగప్ప, మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, హనుమంతు శేఖర్, లక్ష్మణ్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, విద్యాసాగర్, జై ఆనంద్, సూర్య ఆంజనేయులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు దసరా శుభాకాంక్షలు

**సంగారెడ్డి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** దసరా పండుగను పురస్కరించుకుని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు జమ్మి ఆకులు అందించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలతో ఆప్యాయంగా ముచ్చటించారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏదులలో వివాహిత అదృశ్యం... పోలీసులకు ఫిర్యాదు

**రేవల్లి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** ఏదుల మండల కేంద్రంలో వివాహిత అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఏదుల గ్రామానికి చెందిన నక్క చంద్రకళ (35) ఈ నెల 21వ తేదీ తెల్లవారుజాము నుండి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 14 ఏళ్ల క్రితం చంద్రకళకు దావర చెన్నయ్య కుమారుడు రాముతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడ, ఒక మగ సంతానం ఉన్నారు. అయితే గత రెండేళ్లుగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 21న రాత్రి భార్యాభర్తల మధ్య మరోసారి వివాదం జరగగా, మరుసటి రోజు తెల్లవారుజామున చంద్రకళ ఇంటి నుండి వెళ్లిపోయి కనిపించకుండా పోయింది. బంధువులు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో, గ్రామానికి చెందిన కావలి లింగం తండ్రి లేట్ బాలయ్య పై అనుమానం వ్యక్తం చేస్తూ, బాధితురాలి మామ దావర చెన్నయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న గోపాల్‌పేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## వ్యాధి సోకిన కుక్కలను పరిశీలించిన అధికారులు

**హత్నూర, అక్టోబర్ 23 (జనంసాక్షి):** వింత వ్యాధి బారిన వీధి కుక్కలు శీర్షికతో జనంసాక్షి పత్రికలో ప్రచురితమైన కథనానికి వైద్యాధికారులు స్పందించారు. మండలంలోని నస్తీపూర్ గ్రామంలో వ్యాధి సోకిన కుక్కలను శనివారం పశు వైద్యాధికారి హేమలత పరిశీలించారు. కుక్కలకు డెర్మటైటిస్ అనే వ్యాధి సోకిందని ఆమె తెలిపారు. ఈ విషయం పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆమె చెప్పారు. జంతు సంరక్షణ స్వచ్ఛంద సంస్థల ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి ప్రమీల, ఉపసర్పంచి మహేందర్, సాయిలు, శేఖర్ చారి తదితరులు ఉన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

- 80 మందికి నేత్ర పరీక్షలు
- 27 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారణ



**బెజ్జంకి, అక్టోబర్ 23 (జనంసాక్షి):** బెజ్జంకి గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 80 మందికి నేత్ర పరీక్షలు చేయగా, 27 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు నిర్ధారించారు. వారిని తదుపరి చికిత్స కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించారు.

బాధితులకు ఉచిత రవాణా, భోజనం, అద్దాలు, మందులు అందజేస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జానకి రాములు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఉపసర్పంచ్ దుమాల మహేష్, నేత్ర వైద్య నిపుణులు చింతల ప్రభాకర్, లయన్స్ క్లబ్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఆత్మకూరులో కాంగ్రెస్ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం



**ఆత్మకూర్, అక్టోబర్ 23(జనంసాక్షి):** గౌరవ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి రాక సందర్భంగా నేడు ఆత్మకూరులో మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు ఎన్. నాగేశ్వర్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. నేడు అక్టోబర్ 24 శనివారం ఉదయం 10 గంటలకు ఆత్మకూర్ సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఈ సమావేశం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మాజీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్, NSUI, మహిళా అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సర్పంచులు మరియు దీవా లు, గ్రామ అధ్యక్షులు అందరూ హాజరు కావాలని వారు కోరారు.

## బీఆర్ఎస్ అగ్రనేతలకు విజయదశమి శుభాకాంక్షలు

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌కు పూల మొక్క అందజేత
- హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 23 (జనంసాక్షి):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు పూల మొక్కను అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును మునిపల్లి మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి పైతర సాయికుమార్ హరీశ్ రావుకు పుష్పగుచ్ఛం అంద జేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండలానికి సర్పంచులు మల్లేశం, రమేష్ నాయకులు తుడుం దుర్గయ్య, నవీన్, సురేష్, హుస్సేన్, టేకూరి వీరన్న, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి

- వెనకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 23(జనంసాక్షి):** విద్యార్థులు చదువులో రాణించేందుకు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. దసరా సెలవులు పూర్తయినందున విద్యార్థులు తప్పకుండా యూనిఫార్మ్ వేసుకొని పాఠశాలకు రావాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు తక్కువగా రావడంతో తల్లిదండ్రులకి ఫోన్ చేసి విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా అవగాహన కలిగించాలన్నారు. విద్యార్థులు దసరా సెలవులను ఎలా గడిపారో అడి గారు. సెలవులకు ముందు ఇచ్చిన అసైన్మెంట్స్‌ను పూర్తిచేసి ఉపాధ్యాయులకు ఇవ్వాలని సూచించారు. వెనుకబడ్డ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పాఠశాల లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. దాతల సహకారంతో నిర్మించిన స్టేజ్ షెడ్‌ను పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించి విద్యార్థుల సంఖ్య ఆధారంగా తగినన్ని మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తామన్నారు. దసరా సెలవులు పూర్తయినందున జిల్లా లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులు తమ పాఠశాలలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్య టనలో గద్వాల మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, గద్వాల తహ సిల్దార్ హరికృష్ణ, పాఠశాల జిహెచ్ఎం రేణుకాదేవి, తదితరులున్నారు.



## కాంగ్రెస్ తెచ్చిన కరువుతో వట్టిపోయిన పెద్దవాగు!

ప్రస్తుతం పెద్దవాగు ఎండిపోవడంతో రైతులు పంటలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆల ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఎత్తిపోతల మోటార్లు పనిచేయడం లేదని ఆరోపించారు. కృష్ణా నది జిల్లాలో ప్రవహిస్తున్నప్పటికీ సాగునీరు అందక పంటలు ఎండిపోవడం బాధాకరమన్నారు. ఏపీ ప్రభుత్వం దూర ప్రాంతాలకు నీటిని తరలిస్తుండగా, ఇక్కడి రైతులకు నీరు అందడం లేదని విమర్శించారు. పెద్దవాగులో నీరు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ఇసుక దోపిడీ జరుగుతోందని, రైతుల ప్రయోజనాల కంటే ఇసుకపై కొందరికి ఎక్కువ శ్రద్ధ ఉందని ఆరోపించారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఇసుక దోపిడీకి సీఎం అడ్డుకట్ట వేయాలని, ఇసుక మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేశారు.

రైతులకు రైతు భరోసా, బీమా, ఎరువులు, పంట కొనుగోళ్లు, విద్యుత్ వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. శ్రీశైలానికి వరద వచ్చినప్పుడే నీటిని ఎత్తిపోసి పెద్దవాగులోకి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్, సౌండ్ సిస్టమ్ నాణ్యత, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం భవన సముదాయం లోని వివిధ శాఖలకు కేటాయిస్తున్న హాళ్లు, గదులను పరిశీలించారు. పై అంత స్తులో శాఖలకు కేటాయి స్తున్న గదుల వివరాలను అదనపు కలెక్టర్ శ్రీను, ఏవో అనిల్ కుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన శాఖలకు కూడా అవసరాని కి అనుగుణం గా గదులు కేటాయించేలా తగిన చర్య లు తీసుకోవాలని సూచిం చారు.కలెక్టరేట్ భవన సముదాయానికి నిరంతర తాగునీటి సరఫరా కల్పించే అంశంపై మిషన్ భగీరథ ఈఈతో ఫోన్‌లో మాట్లా డారు. భవన సముదా యానికి అవసరమైన తాగునీటి సరఫరా ఏర్పా ట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా స్వయం సహాయ క సంఘాలకు, బ్యాంకు ఏటీఎం కేంద్రానికి కేటాయిం చనున్న గదులను పరిశీ లించి, వాటి వినియోగానికి సంబంధించి పలు సూచ నలు చేశారు.కలెక్టరేట్ ప్రాంగణంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన స్థలా న్ని పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో చర్చించారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదే శాన్ని గుర్తించి, అవస రమైన చర్యలు చేపట్టాలని సూచించారు.నూతన కలెక్ట రేట్ భవన సముదాయంలో మిగిలిన నిర్మాణ పనుల న్నింటినీ వారం నుంచి పది రోజుల్లోగా పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. పనుల పూర్తి లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు.ఈ పరిశీలనలో ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకట రమణయ్య, డీఈఈ రాములు, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# గేట్ల పంచాయతీల పరిష్కారానికే భూముల రీ సర్వే




- **ఏడి కిషన్, ఆర్డిఓ రామకృష్ణ**

**శివ్వంపేట, అక్టోబర్ 23 (జనంసాక్షి):**
గ్రామాలలో ఎటువంటి భూ సమస్యలు లేకుండా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా భూ కొలతల అధికారి ఏడి కిషన్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణా లు పేర్కొన్నారు.

మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం స్థానిక తాసిల్దార్ కమలాద్రి ఆధ్వర్యంలో భూముల రీ సర్వే పై గ్రామసభ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడి కిషన్, ఆర్డిఓ రామకృష్ణ, తహసిల్దార్ కమలాద్రి లు మాట్లాడుతూ డిజిటల్ భూ సర్వే ద్వారా 100 సంవత్సరాల పాటు ఎటువంటి భూ సమస్య లేకుండా చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న గట్టు, గేట్ల పంచాయతీలు, లేకుండా చేయడానికి ఈ మెగా డిజిటల్ భూ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భూ సర్వే అయిన తర్వాత ఒక కామతానికి ఒక భూధార్ నంబర్ ని ఆ రైతుకు కేటాయించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా రికార్డులో ఒకరు ఉండి ఖస్తులో మరొకరు ఉంటే అటువంటి వివాదాస్పద భూ సమస్యలను కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ సర్వే అయిన తర్వాత ప్రతి టైటిల్ కు మ్యాపు, రికార్డు, ఆన్లైన్ కచ్చితంగా ఉంటుందని చెప్పారు. ఈ భూముల సర్వేలో మొదటగా గ్రామాన్ని సర్వే జరిపి, ఆ తర్వాత గ్రామకంఠాలు, చెరువులు, కుంటలు, రోడ్లు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు ప్రతిదీ సర్వే చేస్తామని వెల్లడించారు. భూమి అమ్మిన వ్యక్తి ఖాస్తు లో ఉన్న అతడి పొజిషన్ ఎగరగొట్టి, కొనుగోలు చేసిన వ్యక్తికి పొజిషన్ అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు. డిజిటల్ భూ సర్వే ద్వారా భూ రికార్డుల ట్యాంపరింగ్ అవకాశం లేకుండా 100 శాతం పారదర్శక సేవలు అందించడమే కాకుండా సరిహద్దు తగాదాలను శాశ్వతంగా నివారించడం ఈ సర్వే ముఖ్య ఉద్దేశమని వారు వివరించారు. రైతులు సర్వే చేసేటప్పుడు రైతులందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ నిరంజన్, మండల సర్వేయర్, అరుణ్ కుమార్, సర్పంచ్ గుణంగారి రాజు, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ శ్రావణి ప్రవీణ్ గౌడ్, సభ్యులు సంజీవ్ కుమార్, ప్రవీణ్, పద్మ లింగం యాదవ్, మైసమ్మ మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, జనార్ధన్, మాజీ సర్పంచులు గ్రామ రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చోట వేగ నిరోధకాలు, రంబుల్ స్ట్రిప్స్, వేగాన్ని గుర్తించే పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదకర మలుపులు, ఇరుకైన రహదారుల వద్ద హెచ్చరిక బోర్డులు, అవసరమైన ప్రాంతాల్లో ఎత్తైన విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతోపాటు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా గుర్తించిన లోపాలను త్వరగా పరిష్కరించి, తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, రహదారులు--భవనాల శాఖ ఇంజినీర్లు, జిల్లా రవాణా అధికారి వాసు, పోలీసు, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

- **ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**నర్సాపూర్ అక్టోబరు 23 (జనం సాక్షి):**
రానున్న రబీ సీజన్‌లో నీటి వినియోగాన్ని తగ్గించే ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

శుక్రవారం నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట గ్రామంలో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నీటి అవసరం అధికంగా ఉండే వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు.ఎండల ప్రభావంతో పంటలు దెబ్బతినకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కుసుమ, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రభుత్వం సబ్సిడీలు, వివిధ పథకాల ద్వారా ప్రోత్సహిస్తోందని కలెక్టర్ వివరించారు.

ఆయిల్‌పామ్ సాగులో అంతర పంటలను పండించడం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల పంటలకు కలిగే నష్టాలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్‌కుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, చిన్నచింతకుంట సర్పంచ్ సరిత మహేశ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.. రైతులకు అవగాహన కల్పిద్దాం!

- **చింతల్‌గట్టులో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమం**
- **రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి..**
- **నీటి సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలి...**



**కోహీర్, అక్టోబర్ 23 (జనంసాక్షి):** రైతులు నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని చింతల్‌గట్టు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల అధిక వినియోగాన్ని తగ్గించి, భూసారాన్ని కాపాడు కుంటూ పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను పాటించాలని అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.

**భూమిని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత...**

ఈ సందర్భంగా జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన గృహ విజ్ఞాన శాస్త్రవేత్త హేమలత మాట్లాడుతూ.. భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ఖేత్ బచావో అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల స్వభావంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని, అందువల్ల శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులు, వాటి ప్రభావాలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలను పండించి నేరుగా విక్రయించడంతో పాటు వాటితో విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్‌లో విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.

**నీటి సంరక్షణతోనే వ్యవసాయానికి భరోసా...**

కోహీర్ మండల వ్యవసాయ అధికారి పి. నవీన్ కుమార్ మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. సమీకృత వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా పంటల సాగుతో పాటు అనుబంధ రంగాల నుంచి కూడా ఏడాది పొడవునా ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమకున్న భూమిలో కొంత భాగంలో సహజ వ్యవసాయ పద్ధతులను అమలు చేసి వాటి ప్రయోజనాలను తెలుసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు.

**పంట వ్యర్థాలను కాల్చొద్దు.. నేలలో తేమను కాపాడుకోండి**

జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం ఫామ్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకునే పరిస్థితులపై రైతులు ముందస్తు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చివేయకుండా పొలాల్లోనే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పంట సాళ్ల మధ్య వ్యర్థాలను పరచడం ద్వారా మల్చింగ్ ప్రయోజనం లభిస్తుందని, నేలలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు. తద్వారా నీటి కొరత పరిస్థితుల్లో పంటలకు కొంతవరకు రక్షణ కల్పించవచ్చని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులకు నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**రైతులకు ఉపయోగకరమైన సూచనలు...**

వ్యవసాయంలో నేల ఆరోగ్య పరిరక్షణ, నీటి పొదుపు, పంట వ్యర్థాల నిర్వహణ, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక, వ్యవసాయ ఖర్చుల తగ్గింపు, పంట ఉత్పత్తులకు అదనపు విలువ కల్పించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, హెచ్‌ఈఓ రవీందర్, గ్రామ ఉపసర్పంచ్ ఖలీల్, కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త హేమలత, మండల వ్యవసాయ అధికారి పి. నవీన్ కుమార్, ఫామ్ మేనేజర్ శ్రీకాంత్‌తో పాటు.సంగన్న పాటిల్ నరసింహులు డీలర్ రమేష్ రవి మావయ్య మధు సుభాష్ రామ్ రెడ్డి రాజన్న చాంద్ పాషా నర్సింలు శంకర్ కాసిం.గ్రామ రైతులు.తదితరులు పాల్గొన్నారు.